



# కరపత్రం

SINCE 2014

బుధవారం సెప్టెంబర్ 3 2025 | సంపుటి :0 | సంచిక :318 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం: సీఎం రేవంత్‌రెడ్డి



- రైతుల విద్యుత్ బకాయిలను రద్దు చేసి, వారిపై పెట్టిన కేసులను కొట్టివేసి వై.ఎస్.ఆర్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు.
- ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా, అది వై.ఎస్.ఆర్ పేరుతోనే గుర్తుంటుందని రేవంత్ రెడ్డి చెప్పారు.
- వై.ఎస్.ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేయడానికి ఎవరికీ ధైర్యం ఉండదు.
- ఆయన స్ఫూర్తితోనే, తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచింది.

## 5వేలమంది విఆర్‌వోలకు నియామక పత్రాలు

5న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

2 లో

హైదరాబాద్: రైతులకు ఉచితవిద్యుత్‌పై మాజీ సీఎం వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.

"భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని ఈ ప్రభుత్వం కొనసాగిస్తోంది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 2లక్షలు ఉంటే రూ. 10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి.

పేజి 2లో ▶

## ఉద్యోగ సంఘాల జేఏసీతో భట్టి, శ్రీధర్‌బాబు చర్చలు..

### ఛలో హైదరాబాద్ వాయిదా



హైదరాబాద్: సచివాలయంలో ఉద్యోగ సంఘాల జేఏసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు చర్చించారు. ఈనెల 8న విధివిధానాలు ఖరారు చేసి, త్వరలో హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ హామీ ఇచ్చింది. టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి వర్గ ఉప సంఘం తెలిపింది. పెండింగ్ బిల్లుల విడుదల, నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు హామీ లభించింది. విజిలెన్స్, ఏసీబీ కేసులతో రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కేబినెట్ సబ్ కమిటీ అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 8 నుంచి 19 వరకు చేపట్టనున్న జిల్లా బస్సు యాత్ర, 12న ఛలో హైదరాబాద్ వాయిదా వేస్తున్నట్టు ఉద్యోగ సంఘాల ఐకాస తెలిపింది.

## విమాన ఇంధనంలో కల్తీ.. ప్రయాణికుల ప్రాణాలు గాల్లోనే: జస్టిస్ నగేష్ బీమపాక



హైదరాబాద్: విమాన ఇంధన కల్తీపై తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ బీమపాక కీలక వ్యాఖ్యలు చేశారు. "విమాన ఇంధనాన్ని కూడా కల్తీ చేస్తున్నారు. గాల్లో ఉండగా కల్తీ ఇంధనం వల్ల సమస్య తలెత్తితే బాధ్యులెవరు? ప్రయాణికుల ప్రాణాలు గాల్లోనే కలుస్తాయి" అని విమాన ఇంధన సరఫరా గుత్తేదారు గురునాథం పిటిషన్ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు.

## కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



2లో..

హైదరాబాద్: ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేస్తూ కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. "కేసీఆర్ నిర్ణయంతో మహిళలు ఎక్కువగా సంతోషపడుతున్నారు. కవిత వ్యాఖ్యలు భారత రాష్ట్ర సమితికి నష్టం చేసేలా, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయి. నష్ట నివారణ, కార్యకర్తలకు స్థైర్యం ఇచ్చేందుకు కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

## కుటుంబం కన్నా పార్టీ ముఖ్యమని చాటిన కెసిఆర్

### పార్టీ ఎమ్మెల్యేలు వివేకానంద, పల్లా స్పందన



హైదరాబాద్,సెప్టెంబర్ 1(ఆర్ఎన్ఎ): ఎమ్మెల్సీ కవిత పనులవల్ల బిఆర్ఎస్ పార్టీకి నష్టం జరుగుతోందని గుర్తించారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా మని అన్నారు. వివేకానంద మీడియాతో మాట్లాడుతూ.. పార్టీకి నష్టం చేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని నిర్ణయం తీసుకున్నారని, తప్పు చేస్తే కుటుంబసభ్యులనైనా సహించనని కెసిఆర్ గతంలోనే చెప్పారని తెలియజేశారు. కన్న బిడ్డ కంటే కష్టంలో పార్టీకి అండగా ఉన్నవారే ముఖ్యమని చాటారని, పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైందని వివేకానంద పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల నిర్ణయం మేరకే ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

పేజి 2లో ▶

# ఎమ్మెల్సీ కవిత విషయంలో ఏం జరిగింది...?

- కవిత బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాలను కుదిపేసింది•
- బీఆర్ఎస్‌లో సునామీ సృష్టించిందనే చెప్పాలి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు•
- కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.•




హైదరాబాద్: కల్వకుంట్ల కవిత రెండు తెలుగు రాష్ట్రాలకు.. పరిచయం ఉన్న పేరు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కూతురు అయినా.. తన నైపుణ్యంతో రాజకీయాల్లో తనకుంటూ ఒక గుర్తింపు సంపాదించుకుంది. తన నాయకత్వ పటిమతో.. బీఆర్ఎస్ పార్టీలో తనకంటూ ఓ స్థానం తెచ్చుకుంది. బీఆర్ఎస్ తరఫున గతంలో ఏంపీగా.. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కవిత సేవలందిస్తున్నారు. అన్నిబానే ఉన్నాయి అనుకున్న టైమ్‌లో.. కవిత జీవితంలో పెను తుఫానుగా.. లిక్కర్ స్కామ్ కేసు వచ్చి పడింది. దీంతో ఒక్కసారిగా కవిత జీవితం.. అతాలకుతలం అయ్యింది.

పేజి 2లో ▶

## పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైంది: ఎమ్మెల్యే వివేకానంద



హైదరాబాద్: ఎమ్మెల్సీ కవిత విషయంలో కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. కవిత చర్యల వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని కేసీఆర్ గుర్తించారని చెప్పారు. పార్టీకి నష్టం చేస్తే ఎవరినీ ఉపేక్షించకూడదనే సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తప్పు చేస్తే కుటుంబసభ్యులనైనా సహించనని కేసీఆర్ గతంలోనే చెప్పారని, కన్న బిడ్డకంటే కష్టంలో పార్టీకి అండగా ఉన్నవారే ముఖ్యమని చాటారని తెలిపారు. పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైందని ఎమ్మెల్యే వివేకానంద

2లో..

## హాస్టల్ లను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్





**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట : సెప్టెంబర్ 2**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు హాస్టల్ లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ, ఎస్సీ హాస్టల్ బాలికలు, డిగ్రీ, పీజీ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. హాస్టల్ లో నిర్వహించే బోజన సదుపాయాలు, వండే ప్రదేశాలను, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వ్యాపారంలో తనామనా తకరారు

ఆర్థిక పరిస్థితుల్లో తేడాలొస్తే ఆలోచనలు తలకిందులు అవుతాయి. ఆందోళనలు పుడతాయి. కొత్త వాదాలు వస్తాయి. బలబలాల ప్రదర్శనలు మొదలవుతాయి. చరిత్ర అంతా ఇదే జరిగింది. దాన్ని ఈ కోణం నుంచి చూస్తే వైవిధ్యభరిత జీవితం కనపడుతుంది. రాజవంశాలతో విసుగుపుట్టించే చరిత్ర పోయి సాధారణ ప్రజల ప్రయాణంలో వెలుగుచీకట్లు వెల్లడవుతాయి. వివిధవర్గాల సంఘర్షణలు, సమైక్యతలపై సమగ్రచిత్రం అందుతుంది. తెలంగాణలో మార్వాడీల వ్యాపార ఆధిపత్యంపై తలెత్తుతున్న ఆందోళనల నేపథ్యంలో చరిత్రను తడిమితే ఎన్నో ఆసక్తికరమైన అంశాలూ బయటపడతాయి. వ్యాపారాల్లో మార్వాడీల ఆధిపత్యం నిన్నమొన్నటిది కాదు. దీని వెనుక 250 ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. నిజానికి మార్వాడీ పేరుతో ఒక కులం లేదు. ఒక తెగ లేదు. రాజస్థాన్‌లోని మార్వార్ ప్రాంతం నుంచి వ్యాపారాల కోసం తరలి వచ్చిన వాళ్లందరినీ మార్వాడీలు అనటం ఒక నానుడిగా మారిపోయింది. మార్వార్ నుంచే గాక రాజస్థాన్‌లోని ఇతర చోట్ల నుంచి వచ్చిన వాళ్లని కూడా అదే పేరుతో పిలవటం మొదలైంది. మార్వాడీలుగా మనందరం పిలిచే వాళ్లందరూ ఎక్కువగా వైశ్యవర్గంలోని వివిధ కులాలకు చెందినవారే. ఆ వర్గంలో 30కి పైగా కులాలు ఉన్నాయి. అందులో ఆరు ప్రధాన కులాలను సూచించే పేర్లు ఏదో విధంగా మనకు నిత్యం తారసపడుతూనే ఉంటాయి. అగర్వాల్, మహేశ్వరి, ఓస్వాల్, పోర్‌వాల్, ఖండేల్‌వాల్, శ్రీమాలి అనే వాటిని ఆ ఆరు కులాలుగా చరిత్రకారులు చెబుతారు. ఈ కులాలకు చెందినవారే ఇప్పటికీ వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. బిర్లా, గోయంకా, సింఘానియా, బజాజ్, ఖేతాన్, మిత్తల్, గోయల్, ముంద్రా, జలాన్, పొద్దార్, ఝున్‌ఝున్‌వాలా, కనోరియా ఇంటిపేర్లున్న వారందరూ అగర్వాల్ కులానికి చెందినవారు.

## కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

మొదటిపేజీ తరువాయి

తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా ఉపేక్షించేది లేదని ఆయన గతంలో చెప్పారు.. అందుకు అనుగుణంగానే నిర్ణయం తీసుకున్నారు. 20 నెలలుగా కార్యకర్తలు అలుపెరుగని పోరాటం చేస్తుంటే.. కవిత వ్యాఖ్యలు పార్టీకి నష్టం చేస్తున్నాయి. పార్టీని నమ్ముకున్న సైనికుల కంటే పేగుబంధం గొప్పది కాదని కేసీఆర్ భావించారు. కేసీఆర్ తీసుకున్న సాహసోపేత నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా హర్షిస్తున్నాం" అని సత్యవతి రాథోడ్ అన్నారు.

### భారత రాష్ట్ర సమితిని విమర్శిస్తే.. కేసీఆర్‌ను విమర్శించినట్టే: గొంగిడి సునీత

భారత రాష్ట్ర సమితిని విమర్శిస్తే.. కేసీఆర్‌ను విమర్శించినట్టేనని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. "పార్టీ ఉంటే ఎంత.. పోతే ఎంత అని కవిత అంటున్నారు. రెండు సార్లు ఎంపీ టికెట్, రెండు సార్లు ఎమ్మెల్సీ అవకాశం ఎలా వచ్చింది. క్షేత్రస్థాయికి వెళ్తే కవితకు పరిస్థితులు అర్థం అవుతాయి. కవితకు కేసీఆర్ కన్నతండ్రి.. కోట్లాది మంది ప్రజలు కేసీఆర్‌ను బాపు అని పిలుచుకుంటున్నారు. పార్టీకి చాలా మంది ద్రోహం చేశారు. అందులో తాను కూడా ఉండాలని కవిత అనుకుంటే ఏం చేయలేం. కవిత తనకు తానే గొయ్యి తీసుకున్నట్లు అర్థం అవుతుంది. వెనుక ఎవరు ఉండి నడిపిస్తున్నారో కాలమే తేలుస్తుంది. కవితకు పార్టీ అనేక అవకాశాలు కల్పించింది. పార్టీ నుంచి బయటకు వెళ్లిన చాలా మంది ఏమయ్యారో అందరికీ తెలుసు, కవిత కూడా అంతే" అని సునీత అన్నారు.

### ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు బాధ కలిగించాయి

హరీశ్‌రావు, సంతోష్‌పై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు బాధ కలిగించాయని మాజీ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. "పేగు బంధం కంటే.. పార్టీ బంధం, ప్రజా బంధం గొప్పది అని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ నాడు తన ప్రాణాన్ని పణంగా పెట్టారు. ఇవాళ పార్టీ కోసం తన కుటుంబ బంధాన్ని కూడా పణంగా పెట్టుకున్నారు" అని మాజీ ఎంపీ అన్నారు.

## పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైంది: ఎమ్మెల్యే వివేకానంద

మొదటిపేజీ తరువాయి

పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే కవితపై చర్యలు తీసుకున్నట్లు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. 60లక్షల పార్టీ కార్యకర్తల మనోభావాల మేరకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. "పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా చర్యలు తప్పవు. కన్నబిడ్డ కంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని కేసీఆర్ తెలియజేశారు. కాంగ్రెస్ ఉచ్చులో పడి ఆ పార్టీ చెప్పినట్లు కవిత నడుచుకుంటున్నారు. ప్రాంతీయ పార్టీల్లో కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటు"అని అన్నారు.

## 5వేలమంది వీఆర్‌వోలకు నియామక పత్రాలు

మొదటిపేజీ తరువాయి

నూతనంగా నియమితులైన 5వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేయనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్ లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు.

ఈ కార్యక్రమ ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు- చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు- చేయాలని ఆర్.టి.సి ఎం.డి ని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్ ను ఆదేశించారు. టెలికా÷-ఫరెన్స్‌లో రోడ్డు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ. 2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలి"అని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

## కుటుంబం కన్నా పార్టీ ముఖ్యమని చాటిన కెసిఆర్

మొదటిపేజీ తరువాయి



పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడిన చర్యలు తప్పవని.. కూతురైన, బంధువువైనా సరే.. పార్టీ శ్రేయస్సే కేసీఆర్‌కు ముఖ్యమని తేల్చి చెప్పారు. ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పందించారు. కవిత కాంగ్రెస్ పార్టీ ఉచ్చులో పడి బీఆర్ఎస్ సీనియర్ నాయకులపై బాధ్యత రహితమైన ప్రకటనలు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రాంతీయ పార్టీలలో కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటని విమర్శించారు. దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలలో చిచ్చు పెట్టడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. 60 లక్షల పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతినకుండా కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని.. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. నేత కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. గత కొద్ది రోజులుగా కవిత ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నందున ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం, పార్టీ కీలక నేతలకు వ్యతిరేకంగా మాట్లాడటంతో కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు- ప్రకటనలో పేర్కొన్నారు. కవిత సస్పెండ్‌ను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరూ స్వాగతిస్తున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. కొంతకాలంగా పార్టీకి నష్టం కలిగించేలా కవిత వ్యవహరిస్తున్నారన్నారు. కవిత సస్పెన్షన్ విషయంలో పార్టీ సరైన నిర్ణయం తీసుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేసీఆర్ తన కుమార్తె కవిత కంటే పార్టీ భవిష్యత్తు ముఖ్యమని సందేశం ఇచ్చారన్నారు. అయితే కవిత చేస్తున్న ఆరోపణలను ఎవరూ విశ్వసించరని గుర్తు చేశారు. కష్ట కాలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉండాల్సిన కవిత శత్రువులకు చేయూత నివ్వడంతో తమ మనసులు బాధిస్తున్నాయని బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కవిత ప్రభావం ఏమీ ఉండదంటూ ఆయన జోస్యం చెప్పారు.

# మ్మెల్సీ కవిత విషయంలో ఏం జరిగింది..?

మొదటిపేజీ తరువాయి

ఈ కేసులోనే ఆమె తీహార్ జైల్లో వంద రోజులుకు పైగా ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం కవితను అష్టకష్టాలు పడి బయటకు తీసుకొచ్చింది. బయటకు అయితే తీసుకొచ్చింది కానీ దగ్గరకు తీసుకోలేక పోయింది ఆ పార్టీ. దీంతో కవిత వేరు కుంపటి వైపు అడుగులు వేస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే నాటి నుంచి నేటి వరకు కవిత ఏం మాట్లాడినా, ఏం చేసినా సెన్సేషన్‌గా మారిపోయింది.

అయితే తాజాగా.. కవిత బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాలను కుదిపేసింది. బీఆర్ఎస్‌లో సునామీ సృష్టించిందనే చెప్పాలి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. సుదీర్ఘ చర్చల తర్వాత నేతలు, కార్యకర్తల అభిప్రాయాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు హైకమాండ్ ఆరోపించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

### కవిత సంచలన వ్యాఖ్యలు..

సోమవారం నాడు మీడియాతో మాట్లాడిన కవిత.. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. తానిప్పుడు మాట్లాడితే తన వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర అని.. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారని అన్నారు కవిత. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారని ఆరోపించారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు కవిత. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎంత? లేకపోతే ఎంత? అని కవిత వ్యాఖ్యానించారు.

### అన్‌ఫాలో..

సామాజిక మాధ్యమాల్లో కవితను వెంటనే ఆన్‌ఫాలో కావాలని బీఆర్ఎస్ ఐటీ విభాగం నుంచి పార్టీ శ్రేణులకు ఆదేశాలు వెళ్లినట్లు గులాబీ వర్గాలు చెబుతున్నాయి. ఆ వెంటనే ఎక్స్ ఖాతాలో కవితను ఫాలో అవుతున్న కార్యకర్తలు వెంటవెంటనే అన్‌ఫాలో అయ్యారు. సామాజిక మాధ్యమాల్లో ఆమెకు వ్యతిరేకంగా కామెంట్లు పెట్టడం మొదలుపెట్టారు. ఎలక్ట్రానిక్ మీడియాలో బీఆర్ఎస్ తరఫున చర్చలకు వెళ్లిన నేతలు కూడా కవిత తీరును తీవ్రంగా తప్పుబట్టారు. కొందరైతే కవిత తీరు వల్లే గత ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయం పాలైందని ఆరోపించారు. మరికొందరు తక్షణమే ఆమె పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌ఎల్పీ వాట్సప్ గ్రూప్ నుంచి కవిత పీఆర్వోను తొలగించారు. హరీశ్‌రావు ఆరడుగుల బుల్లెట్ అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం పోస్టులు పెట్టింది. ఆ ట్వీట్‌ను కేటీఆర్ రిట్వీట్ చేశారు. ఇది కవితకు కౌంటర్ అనే చెప్పాలి.

### అసలేంటీ పంచాయతీ..

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితను సీబీఐ, ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో దాదాపు 100 రోజులకు పైగా జైల్లో ఉన్న కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంతో జైలు నుంచి విడుదలయ్యాయి. కవిత జైల్లో ఉన్న సమయంలో ఆమెకు సంఘీభావం తెలిపేందుకు కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులు కూడా జైలుకు వెళ్లిన సందర్భాలూ ఉన్నాయి. ఆమె జైలు నుంచి విడుదలయ్యాక.. ఢిల్లీకి వెళ్లి మరీ ఘన స్వాగతం పలికారు. ఇంత వరకు బాగానే ఉంది. ఆ తరువాతే ఊహించని పరిణామాలు చోటు చేసుకున్నాయి.

జైలు నుంచి విడుదలయ్యాక కవిత.. కొంత కాలం సైలెంట్‌గా ఉన్నారు. ఆ తరువాత బీసీ నినాదం ఎత్తుకుని.. ఊహించని రీతిలో యాక్టీవ్ పాలిటిక్స్ నిర్వహించారు. తెలంగాణ జాగృతి పేరుతో పార్టీ అధిష్టానానికి కనీస సమాచారం ఇవ్వకుండా జిల్లాల్లో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ వచ్చారు. బీసీ నినాదంతో పెద్ద ఉద్యమాన్ని చేపట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే పలు సభల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామెంట్స్ కూడా చేశారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో సామాజిక న్యాయం జరుగలేదంటూ బాంబ్ పేల్చారు. అప్పటి నుంచి ఈ వివాదం మొదలైంది.

### వరంగల్ సభలో..

ఈ తరుణంలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను అంగరంగ వైభవంగా నిర్వహించింది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. అయితే సభలో కవిత పేరు ప్రస్తావన కాదు కదా.. కనీసం ప్లెక్సీల్లో ఫోటో కూడా పెట్టలేదు. సభ మొత్తం కేటీఆర్ నాయకత్వాన్ని బలోపేతం చేసేలా ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సభలో తన ఫోటో లేకపోవడంతో కవిత తీవ్ర అసంతృప్తికి గురైనట్లు వార్తలు వచ్చాయి.

### లేఖ లీక్..

బీఆర్ఎస్ రజతోత్సవ సభ జరిగిన కొంత కాలం తరువాత.. కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఒక లేఖ రాశారు. ఆ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. సభలో కేసీఆర్ ఇచ్చిన ప్రసంగాన్ని ఉద్దేశించి.. లేఖలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే, సీక్రెట్‌గా రాసిన ఈ లేఖ.. కవిత అమెరికా వెళ్లిన తరువాత లీక్ అయ్యింది. ఆ లేఖ నాడు పెను సంచలనం సృష్టించింది. ఇక అమెరికా నుంచి తిరిగి హైదరాబాద్ వచ్చాక లేఖ వ్యవహారంపై కవిత స్పందించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన కామెంట్స్ చేశారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆమె చేసిన కామెంట్స్.. బీఆర్ఎస్‌ను షేక్ చేశాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం కవిత కామెంట్స్‌పై స్పందించారు. పార్టీ లైన్‌లో ఉండి మాట్లాడాలని.. ఏదైనా ఉంటే అంతర్గతంగా చర్చించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కొంతకాలం తరువాత ఈ వివాదం కాస్త సద్దుమణిగింది.

### మల్లన్న కామెంట్స్.. పట్టించుకోని బీఆర్ఎస్..

ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో జాగృతి నేతలు తీన్మార్ మల్లన్న కార్యాలయంపై అటాక్ చేశారు. ఆఫీస్‌ను ధ్వంసం చేశారు. ఈ వివాదం కూడా రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇంత పెద్ద గొడవ జరిగినా.. అందునా కేసీఆర్ కూతురుని మల్లన్న దూషించినా.. బీఆర్ఎస్ నుంచి కనీసం స్పందన రాలేదు. బీఆర్ఎస్ నేతలు ఒక్కరూ కూడా కవితకు సంఘీభావంగా మాట్లాడలేదు. ఈ ఘటన కూడా కవితను వేదనకు గురి చేసిందని ఆమె అనుచరులు చెబుతున్నారు.

### లిల్లీపుట్..

ఇక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని లిల్లీపుట్ అంటూ కవిత సంబోధించడం బీఆర్ఎస్‌లో సంచలనం రేపింది. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన, బీఆర్ఎస్ పార్టీ ప్రారంభం నుంచి కేసీఆర్ వెన్నుదన్నుగా నిలిచిన నాయకుడు జగదీశ్ రెడ్డిని కవిత అలా అనడంతో బీఆర్ఎస్ శ్రేణులంతా కవిత తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివాదం కూడా కవితకు, బీఆర్ఎస్ పార్టీకి మధ్య గ్యాప్ మరింత పెరగడానికి కారణమైంది.

### టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలి పదవి నుంచి తొలగింపు..

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవాధ్యక్షురాలిగా కవిత ఉన్నారు. అయితే, కవిత జాగృతి పేరుతో కొత్త కమిటీలు ప్రకటించడంతో వివాదం మరింత ముదిరింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. టీబీజీకేఎస్‌కు గౌరవాధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్ పేరును ప్రకటించారు. అంటే కవితను ఆ పదవి నుంచి తొలగించారన్నమాట. ఈ సమయంలో కవిత అమెకాలో ఉన్నారు. అక్కడి నుంచి కవిత ఒక లేఖ విడుదల చేశారు. తనపై కొందరు కుట్రలు చేస్తున్నారంటూ ఆ లేఖలో ఆరోపణలు గుప్పించారు. మొత్తంగా ఈ వ్యవహారం కూడా కవిత, బీఆర్ఎస్ పార్టీ మధ్య దూరం మరింత పెంచింది.

### ఇప్పుడు సీబీఐ ఎంక్వైరీ పేరుతో..

ఈ వరుస వివాదాల నేపథ్యంలో.. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి వ్యవహారంలో కవిత చేసిన కామెంట్స్ బీఆర్ఎస్‌ను కఠిన నిర్ణయం తీసుకునేలా చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి వెనుక హరీష్ రావు, సంతోష్ రావులు ఉన్నారంటూ కవిత చేసిన వ్యాఖ్యలతో బీఆర్ఎస్ పార్టీలో పెద్ద అలజడి రేగింది. ఈ వరుస పరిణామాల నేపథ్యంలో కవిత కారణంగా పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని భావించిన బీఆర్ఎస్ అధిష్టానం.. ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

## అభివృద్ధి పట్టణాలకేనా! పల్లెలకు లేదా!!

- గ్రామీణ ప్రాంత రోడ్లపై పాలకుల నిర్లక్ష్యం
- సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గురజాల శ్రీధర్



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

అభివృద్ధి అనేది కేవలం పట్టణాలకే పరిమితమైందని, గ్రామీణ ప్రాంతాలు పాలకుల నిర్లక్ష్యానికి బలైతున్నాయని బోయిన్ పెల్లి మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాయిపల్లి గ్రామం నుండి విలాసాగర్ వెళ్లే మట్టి రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని, పాలక కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల రోడ్లపై దృష్టి పెట్టకపోవడం బాధాకరమని, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న గ్రామీణ ప్రాంతాల రోడ్లు అభివృద్ధికి నోచుకోకపోవడం సిగ్గుచేటని, ఇప్పటికైనా పాలకులు స్పందించి, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని అన్నారు.

## అనుమతులు లేకుండా ఇటుక బట్టీల నిర్వహణపై ప్రజావాణిలో ఫిర్యాదు



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట,**

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ శివారులో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహణపై సోమవారం జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన దొగ్గల ప్రకాష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం శంకర్ కి ఫిర్యాదు చేశాడు. మున్సిపల్ కు కూతవేటు దూరంలో ఉన్న మండలంలోని మడిపల్లి గ్రామ శివారులో 401, 407, 408, 409 సర్వే నంబర్లలో సుమారు 10 ఎకరాల వ్యవసాయ భూమిలో జమ్మికుంట తాహసిల్దార్ నుండి నాలా పర్మిషన్ తీసుకోకుండానే వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చకుండా ఇటుక బట్టీల నిర్వహణ చేపడుతున్న విషయంపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ కి ఫిర్యాదు చేసినట్లు ప్రకాష్ తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీకి కూతవేటు దూరంలో అనుమతులు లేకుండా ఇటుక బట్టీల నిర్వహణ చేపడుతున్నప్పటికీ.. సంబంధిత ఇటుక బట్టిల నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని. దీనిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇటుక బట్టీల నిర్వాహకులకు పూర్తిస్థాయిలో అనుమతులు ఉండేవిధంగా చర్యలు తీసుకోవడంతో పాటు వ్యవసాయానికి ఉపయోగపడే భూమిలో ఇటుక బట్టీలు నిర్వహించడం చట్ట విరుద్ధమని ఆయన అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామనిఆర్ఐ శంకర్ చెప్పారు. సంబంధిత విషయాన్ని స్థానిక తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లి దానిపై తగు చర్యలు తీసుకుంటామని ఆర్ఐ ఈ సందర్భంగా చెప్పినట్లు ప్రకాష్ తెలిపారు.

## రాజన్న ఆలయ పలు విభాగాల్లో ఆకస్మిక తనిఖీ..

- భక్తులతో మర్యాదగా వ్యవహరించాలి
- ఆలయ సిబ్బందికి ఈవో ఎల్. రమాదేవి సూచన





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలోని పలు విభాగాలను మంగళవారం రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంట్రల్ గోదాం, లడ్డు ప్రసాద కౌంటర్, ప్రధాన బుకింగ్ కౌంటర్, రికార్డులను కళ్యాణ కట్ట, నూతనంగా ఏర్పాటు చేసిన స్వామివారి నిత్య కళ్యాణం, చండీ హెూమం, సత్యనారాయణ వ్రతం నిర్వహించే ప్రదేశాలను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులతో మర్యాదగా సిబ్బంది వ్యవహరించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వసతులు కల్పించే దిశగా అధికారులు కృషి చేయాలని, భద్రత పరంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట ఆలయ డిఈ మహిపాల్ రెడ్డి, ఏఈ రామ్ కిషన్ రావు, గుట్ట రాజు, సిబ్బంది ఉన్నారు.

# మహిళల ఆర్థిక ఎదగడమే లక్ష్యం.. మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్







**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట : సెప్టెంబర్ 2**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్దే చెందాలని, రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సుద్దుదేశంతో మహిళలు ఆర్థిక లావాదేవీలను పెంచుకుంటూ, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పెంచడానికి మహిళా సంఘాలు ముందుండి నడుస్తున్నాయని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా పట్టణ సమాఖ్య మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, ఏడిఏంసి మల్లీశ్వరి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని, పట్టణ జనాభాలో మహిళలు మహిళ సంఘాలలో ఉన్నారని, వారు సొంత కాళ్లపై నిలవడానికి, వారు ఆర్థికంగా ఎదగడానికి సొంతంగా తీసుకున్న లోన్ లతో కొత్త వ్యాపారం చేసి, ఆర్థికంగా ఎదుగుతున్నారని, మహిళలు తయారు చేస్తున్న వస్తువులకు ఎలాంటి పబ్లిసిటీ లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని, ఇప్పుడు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులు, వారు వాడే వస్తువులను స్వయంగా అడిగి తెలుసుకున్నామని ఆయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలుగా ఉన్న ప్రతి ఒక్కరు దానిని పబ్లిష్ చేయాలని అయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలు తీసుకున్న లోన్ ను సద్వినియోగం చేసుకొని, కొత్త వ్యాపారాన్ని ప్రారంభించి, ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు 2024-25 ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించారు. ముందుగా జీవితాన గెలుపొందిన ప్రార్థన గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజి రెడ్డి, పట్టణ సమాఖ్య కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీతా, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు ధర్నా రాస్తారోకో

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట సెప్టెంబర్ 2**

కెసిఆర్ ని బద్నామ్ చేసేందుకు కాళేశ్వరం పైన వేసిన పియు గోష్ కమిషన్ పైన భగ్గుమన్న బిఆర్ఎస్ నాయకులు

జమ్మికుంట పట్టణంలో కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్. జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు హుజురాబాద్ జమ్మికుంట, పట్టణంలోని గాంధీ చౌరస్తాలో నిరసనలు జరిగాయి.

కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా కక్ష సాధింపు రాజకీయాలు అని బిఆర్ఎస్ ఆరోపించింది.

కాళేశ్వరం ప్రాజెక్టును బీడు భూమిలో నీళ్లు పారేలా చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని ప్రశంసించారు.

నిరసనలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు:

- **"సీఎం డౌన్ డౌన్"**
- **"వాడెవడు వీడెవ్వడు - కేసీఆర్ కి అడ్డెవడు"**
- **కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా**



**కేసీఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తోందని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు.**



ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాలేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని కథలు సృష్టించి, కమిషన్ల పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని అన్నారు.

కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించిన ఘనత కేసీఆర్ ది అని కొనియాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది పియు ఘోష్ కమిషన్ కాదు - పీసీసీ కమిషన్ అని ఎద్దేవా చేశారు.

వ్యవసాయాన్ని దండగ అన్న స్థితి నుంచి పండగగా మార్చింది కేసీఆర్ పాలన" అని బిఆర్ఎస్ నేతలు తెలిపారు.

కేసీఆర్ మీద ఎన్ని ఎంక్వైరీలు పెట్టినా చివరికి న్యాయమే గెలుస్తుంది అని అన్నారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కనీసం యూరియా కూడా అందించలేని పరిస్థితి తీసుకొచ్చిందని విమర్శించారు.

ఒక్క యూరియా బస్తా కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు.

రైతులకు వెంటనే సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే రైతు భరోసా, బోనస్, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పింగిలి రమేష్ తక్కలపల్లి రాజేశ్వరరావు పి ఏ సి ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ మున్సిపల్ మాజీ చైర్మన్ పోడేటి రామస్వామి మాజీ కౌన్సిలర్లు గాజుల భాస్కర్ దయ్యాల శ్రీనివాస్ పొనగంటి మల్లయ్య ( కాంట్రాక్ట్) భోగం వెంకటేష్. పతకాల రమేష్.ఎంపీపీ మాజీ జడ్పీటీసీ లు మాజీ సర్పంచ్ లు పార్లపల్లి రమేష్ వెంకట్ రెడ్డి రామస్వామి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, తోట లక్ష్మణ్ పొనగంటి సందీప్ . రామడుగు రవీందర్రావు తిరుపతిరావు. శ్రీధర్. అధిక సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఆరాధ్య దైవం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి

**- ప్రతిక్షణం పేదల కోసం పరితపించిన నాయకుడు వైయస్సార్**
**- ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్**

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై



రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టించిన జననేత రాజశేఖర్ రెడ్డి అని, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్మెంట్ తదితర పథకాల ద్వారా పేదల ఆరాధ్య దైవంగా నిలిచాడని, ఆయన మరణించి 16 ఏళ్లు అవుతున్న ఇప్పటికీ ప్రజలు నమ్మలేకపోతున్నారని, ఆ మహానేత చేసిన మేలును మరువలేక పోతున్నారని, ఆఖరి శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసం పరితపించిన నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, చిలుక రమేష్, సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమురయ్య, కట్కూరి శ్రీనివాస్, నామాల పోశెట్టి, పీర్ మహమ్మద్, నాగుల విష్ణు ప్రసాద్, ముప్పిడి శ్రీధర్, నాగుల రవీందర్, కోయల్ కార్ మస్తాన్,దూలం భూమేష్ గౌడ్, తోట రాజు, అరుణ్ తేజాచారి, రజాక్ పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట :- సెప్టెంబర్ 2**

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు చాలా ఉపకరిస్తాయని అటువంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎల్. ఐ. సి శాఖ వారికి అభినందనలు తెలియజేస్తున్నాని . జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. వెంకటేశ్వర్లు కొనియాడారు.. ఎల్ఐసి ని స్థాపించి 69 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో జమ్మికుంట మండల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు ఎల్ఐసి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో క్విజ్ పోటీల కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసిసీనియర్ బ్రాంచ్ మేనేజర్ హుజురాబాద్ సిహెచ్ శ్రీధర్ , జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ శ్రీ లేఖాగణేష్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా జమ్మికుంట బ్రాంచ్ డి. ఓ శ్రీ ఈ.రాజేందర్





కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కాకతీయ పాఠశాల విద్యార్థులు ఆఫ్సర్ ఖైనత్, అనిరుధ్ ప్రథమ స్థానాన్ని పొందగా, కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శర్వాన్ సాయి, అనాసులు ద్వితీయ స్థానాన్ని, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) గణేష్, రాజు లు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో పోటీతత్వం ఏర్పడి మరింత ప్రతిభావంతులుగా తయారు కావడానికి అవకాశం ఏర్పడుతుందని ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎల్ఐసి జమ్మికుంట శాఖ డివో రాజేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపినారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, శ్రీనివాస్ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.ప్రధానోపాద్యులు వెంకటేశ్వర్లని ఎల్ఐసి అధికారులు సన్మానించారు.

# దివంగత వైయస్సార్ స్ఫూర్తితో పేద ప్రజల సంక్షేమం,

- రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- ఎన్ని అడ్డంకులు సృష్టించినా స్థానికంలో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ వర్తింపు
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరపత్రం ప్రతినిధిగజ్వేల్ సెప్టెంబర్ 02**
దివంగత వైయస్సార్ స్ఫూర్తితో పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టినట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజ్ఞాపూర్ లో దివంగత వైయస్సార్ విగ్రహానికి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ మండల కాంగ్రెస్ బాధ్యులు సుఖేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్ తదితరులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏకకాలంలో రూ రెండు లక్షల పంట రుణమాఫీ చేసి సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం తీసుకోగా, అలాగే రైతులను ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు సాగుకు సరిపడా ఎరువులు అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గతంలో నిలిచిపోయిన ఆరోగ్యశ్రీని తిరిగి ప్రారంభించి రూ పది లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తుండగా, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ 500 కే గ్యాస్ సిలిండర్ తదితర వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను దివాలా తీయించినప్పటికీ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నట్లు తెలిపారు. కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని అందినంత దోచుకోగా, రాష్ట్ర నిధులు గత ప్రభుత్వ అప్పులు, వడ్డీలకే సరిపోతున్నట్లు ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ కర్ణాకర్ రెడ్డి, వాహీద్, నర్సగౌడ్, యాదగిరి కొండపోచమ్మ దేవాలయం డైరెక్టర్ గుండు లక్ష్మణ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి మాజీద్ కమిటీ అధ్యక్షులు మాతీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దప్పు గణేష్ ముఖ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్ నక్క రేగొండ గౌడ్, శివారెడ్డి , రమేష్ గౌడ్ ,జహీర్, అమరెంధర్, ఉడెం సారిగా శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్, ఆంజనేయులు, మల్లారెడ్డి, ప్రేమ్ కుమార్ కొండల్ రెడ్డి, కప్ప భాస్కర్, ఎండి షరీఫ్, పెరిక నాగరాజు, వెంకట్ గౌడ్, వేణుగోపాల్, హుస్సేన్, సుఖం సురేష్, అరుణ్ కుమార్, శ్రావణ్, మరియు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జనం రోజు డీజేలకు అనుమతి లేదు

- గజ్వేల్ ఇన్స్పెక్టర్ రావి కుమార్-

**గజ్వేల్ సెప్టెంబర్ 02 కరపత్రం ప్రతినిధి**



గజ్వేల్ ఇన్స్పెక్టర్ రావి కుమార్ గజ్వేల్ పట్టణంలో ఉన్న డీజే షాపు యజమానులతో మంగళవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో సమీక్ష నిర్వహించారు సుప్రీంకోర్టు ఆదేశానుసారం డిజిలకు పర్మిషన్ లేదని, గణేష్ మండపాల వద్ద డీజేలు పెట్టవద్దని సూచించారు. వినాయక నిమజ్జనం కార్యక్రమంలో డిజేలు పెట్టవద్దని తెలిపారు. చాలామంది వృద్ధులు వయస్సు పైబడిన వారు డీజే శబ్దాలతో గుండెనొప్పి వచ్చే అవకాశం ఉన్నందున శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉన్నందున డీజేలు ఉపయోగించవద్దన్నారు దాని స్థానంలో సాధారణ శబ్దం వచ్చే రెండు బాక్సులను ఉపయోగించాలని సూచించారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి డిజే షాపు యజమానులు సహకరించాలని తెలిపారు.ఎవరైనా డీజేలు పెడితే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు

## వైకల్యాన్ని బట్టి ఉపకరణాల అందజేత

**గజ్వేల్ సెప్టెంబర్ 02 కరపత్రం ప్రతినిధి**




దివ్యంగా పిల్లల వైకల్యాన్ని బట్టి ఉపకరణాల ఉచితంగా ఇవ్వనున్నట్లు సమగ్ర శిక్ష విభాగం జిల్లా కమ్యూనిటీ మొబైల్ జింగ్ అధికారి రంగనాథ్ తెలిపారు మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బాయ్స్ ఎడ్యుకేషన్ స్కూల్లో భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి ఉచిత ఉపకారణాల నిర్ధారణ శిబిరం నిర్వహించారు గజ్వేల్ జగదేపూర్ వర్గల్ కొండపాక ములుగు తొగుట దౌల్తాబాద్ రాయపోల్ కుకునూరుపల్లి మర్కుకు మండలాల నుంచి 60 మంది పిల్లలు హాజరయ్యారు వారికి వైద్యురాలు కోమలా ,విజయ్ వైద్య పరీక్షలు నిర్వహించారు స్పెషల్ ఎడ్ కెటర్ రాజు మన భవిత స్కూల్ ఐ ఇ ఆర్ పీ హరిత వివిధ మండలాలు ఐ ఇ ఆర్ పీ లు స్పెషల్ ఎడ్ కెటర్లు కెపాల్గొన్నారు

## కాళేశ్వరం పై కాంగ్రెస్ కుట్రలు చేస్తుంది



**కరపత్రం ప్రతినిధి బెజ్జంకి సెప్టెంబరు 2:**
తెలంగాణ వరప్రదయిని కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోందని,కాళేశ్వరం ప్రాజెక్ట్ పై నివేదిక రూపొందించిన ఘోష్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తుందని బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ సభ్యులు లింగాల లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కమీషన్ విచారణ, మాజీ సీఎం కేసీఆర్ పై సీబీఐ దర్యాప్తుకు నిరసన తెపిలి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి ఘోష్ కమిషన్ నివేదిక ప్రతులను తగలబెట్టారు, ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఘోష్ కమిషన్ తప్పుడు నివేదిక ఇచ్చిందినీ తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం పై కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని అన్నారు.నివేదికపై పూర్తిగా చర్చించకుండానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిబీఐ ఎంక్వైరీ కోరడం రాజకీయ కుట్రలో భాగం అని,కావాలనే బిజెపి కాంగ్రెస్ ఒక్కటై పథకం ప్రకారం బీఆర్ఎస్ పై దాడి చేస్తున్నారని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ పై నివేదిక రూపొందించిన ఘోష్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరించారని అన్నారు..ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది శ్రీనివాస్ గుప్తా,బోయినపల్లి శ్రీనివాస్ రావు,కనగండ్ల తిరుపతి, కొమిరె మల్లేశం,నలువాల స్వామి,గుబిరే మల్లేశం, ఎర్రవెల్లి శ్రీనివాస్, వంగల నరేష్,,బిగుల్ల మోహన్, శివకృష్ణ, పర్శరామ్,వెంకటేష్, తిరుపతి,మాశం బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ



**గట్టుప్పల.సెప్టెంబర్ 2.కరపత్రం ప్రతినిది**
,గట్టుప్పల మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు తాహసిల్దార్ రాములు పంపిణీ చేశారు. గట్టుప్పల మండలంతో పాటు పలు గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు మంగళవారం కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ సుకన్య,మాజీ సర్పంచులు, నామని జగన్నాథం,కంచుకట్ల సంపత్, రావుల రమేష్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నామని బుచ్చయ్య, సామల యాదయ్య, గిరి శంకర్, జాజుల యాదయ్య పగిల్లా శంకర్, మహమ్మద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

# సీసీ కెమెరాలు ప్రారంభించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,

- ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం
- సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 02 కరపత్రం ప్రతినిధి**
దౌల్తాబాద్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలు ప్రారంభించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు, అభినందించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో ముఖ్యమైన చౌరస్తాలలో ఎంట్రీ, ఎగ్జిట్ 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు, నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం, ప్రజలకు భద్రత, సెన్సాఫ్ ఆఫ్ సెక్యూరిటీ కలిగించడంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యం,నేరాలను నియంత్రించడంలో నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ఇండ్లలో కాలనీలలో గ్రామాలలో నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు దౌల్తాబాద్ బస్టాండును ఎస్ఐ అరుణ్ చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తీసివేసి, బస్టాండ్ ఆవరణంలో ఎత్తు పల్లాలు లేకుండా మొరం పోయించినాడు, బాత్రూమ్స్ లైటింగ్ నీటుగా చేయించడం వల్ల ఇప్పుడు బస్సులు వచ్చి పోతున్నాయి బస్టాండ్ ను సందర్శించి సందర్శించిన పోలీస్ కమిషనర్ ఎస్ఐ ని అభినందించారు గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో కాసేపు సరదాగా గడిపి వారికి అందిస్తున్న ఫుడ్ మెనూ అడిగి తెలుసుకున్నారు దౌల్తాబాద్ మండల కేంద్రంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించారు ఆనందోత్సవాల మధ్య వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించుకోవాలని యూత్ సభ్యులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నరసింహులు, తొగుట సిఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్ఐ అరుణ్ కుమార్, తొగుట ఎస్ఐ రవికాంత్ రావు, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి భూపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు భద్రయ్య, రాములు, అశోక్, లాల్, రమేష్, నరసింహారెడ్డి, ఎల్లయ్య మరియు దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న వ్యాపారస్తులు, ప్రజలు ప్రజాప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్గల్ మండలం లో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

**వర్గల్ సెప్టెంబర్ 02 కరపత్రం ప్రతినిధి**
వర్గల్ మండలం లో మంగళవారం పలు గ్రామాలును జిల్లా కలెక్టర్ కె హైమావతి పర్యటించారు వర్గల్ తహసిల్దార్ కార్యాలయంన్నీ జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను భూ భారతి చట్టం లోని మార్గదర్శకాల ప్రకారం డిస్పోజల్ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని తహసిల్దార్ రఘువీర్ నీ ఆదేశించారు. కుల, ఆదాయ, రెసిడెన్షియల్ ఇతరత్రా సర్టిఫికెట్ లు వెరిఫై చేసి పెండింగ్ లో ఉండకుండా నిర్ణిత కాల వ్యవధిలో తప్పనిసరిగా సర్టిఫికెట్స్ ఇవ్వాలని ఆదేశించారు.మండలం మొత్తం 367 శాంక్షన్ కి 244 మార్కింగ్ చేశామని 38 మంది కట్టుకోడానికి సుముఖంగా లేరనీ ఎంపీడీవో కలెక్టర్ కి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇసుక, మోరం పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు మానిటర్ చేసి ఇందిరమ్మ ఇళ్లకె వెళ్లేలా చూడాలని తెలిపారు. PMAY యాప్ లో అప్లోడ్ చెయ్యడం పూర్తి చెయ్యాలనీ ఆదేశించారు వర్గల్ మండలం నెంటూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి డ్రై డే, శానిటేషన్ డ్రైవ్ నీ పరిశీలించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా గ్రామ ప్రజలలో అవగాహన కల్పించాలని డ్రైనేజీలు శుభ్రం చెయ్యాలని పంచాయతీ సెక్రటరీ నీ ఆదేశించారు.నెంటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇంటి నిర్మాణం






తో పాటు డ్రైనేజీ వ్యవస్థ కూడా మెరుగ్గా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.నెంటూరు గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. టమాటా పప్పు పెడుతున్నట్లు వంట సిబ్బంది కలెక్టర్ కి తెలపగా మెనూ పాటించాలని ప్రిన్సిపల్ పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ తప్పనిసరిగా పాటించాలని రుచికరంగా వండి వేడిగా ఉన్నపుడే పిల్లలకు పెట్టాలని ఆదేశించారు. అలాగే పాఠశాల పరిసర ప్రాంతాలు చెత్త, చెదరం లేకుండా శుభ్రం చెయ్యాలని ఆదేశించారు.వర్గల్ మండలంలోని మీనాజీపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి ఇందిరమ్మ ఇల్లు ఇంటి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం ఇంటి నిర్మాణం 600 స్క్వర్ ఫీట్ లోపే నిర్మించుకోవాలని ఎక్కువగా నిర్వహిస్తే పేమెంట్ రాదని లబ్ధిదారులకు సూచించారు. పే- మెంట్ లో పెండింగ్ వస్తె ఈ- కేవైసీ చేయించుకోవాలని ఎలాంటి టెక్నికల్ సమస్యలు ఎదురైతే కలెక్టరేట్లోని గృహ నిర్మాణ శాఖ అధికారులను సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని అధికారులను తెలిపారు. మీనాజీపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి మెనూ తప్పనిసరిగా పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. వంటగది చుట్టూ చెత్తాచెదారం నీటినిలువలు ఉండకుండా చూసుకోవాలని సిబ్బందికి తెలిపారు. కిచెన్ గార్డెన్ ను పరిశీలిస్తూ మునగ చెట్లు పెట్టారా, ఎలా ఉన్నాయో చూసి వారంలో రెండు రోజులు కూరల్లో మునగాకు వంట చేసి విద్యార్థులకు పెట్టాలని మునగాకు ఆరోగ్యానికి చాలా మంచిదని ప్రిన్సిపల్ కి తెలిపారు.

## గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సింగపురం ఇమ్మానీయేల్ రాజ్

**కరపత్రం ప్రతినిధి స్టేషన్ ఘనపూర్**
విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా తనయుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానీయేల్ రాజ్ అన్నారు. మంగళవారం ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యల గ్రామంలో సహారా స్టార్ మేకర్స్ యూత్ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజల్లో పాల్గొనీ,అనంతరం గణపతి ఉత్సవాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామ ప్రజలతో, యువకులతో కలిసి గణపయ్య ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





వడ్లూరి మౌనిక ,జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి కొర్నెల్,నియోజకవర్గ సోషల్ మీడియా కోర్డినెటర్ రడపాక రాజ్ కుమార్,మండల ఎంపీటీసీల మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్.మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోష్న,మండల ప్రధాన కార్యదర్శి నారాగోని పద్మ,ధర్మసాగర్ మండల కో ఆర్డినేటర్ భిక్షపతి,చీల్పూరు దేవస్థానం మాజీ డైరెక్టర్ వికాస్ రెడ్డి,నాయకులు తాటికొండ సంపత్,సరిత,సుమలత, యువ నాయకులు ప్రతిష్,ప్రశాంత్,సురేష్,కిషోర్,ప్రణయ్,వినయ్,నితీష్ తదితరులు పాల్గొన్నారు.